క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా బంద్

నిర్మల్‌చైన్‌గేట్: 11కేవీ గాజులపేట్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల నేపథ్యంలో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ రవి ఒక ప్రకటనలో తెలిపారు. గాజులపేట, కొమ్ము నారాయణ రైస్‌మిల్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, బైల్‌బజార్, డాక్టర్స్‌లేన్ ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని.. వినియోగదారులు సహకరించాలని కోరారు.

లోకేశ్వరం ఎస్సైగా సక్రియ నాయక్


బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్సై

లోకేశ్వరం: మండల నూతన ఎస్సైగా సక్రియనాయక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా పని చేసిన మోహన్‌రావు ఉద్యోగ విరమణ పొందారు. ఎస్సై మాట్లాడుతూ అందుబాటులో ఉండి.. ప్రజాసమస్యలు పరిష్కరిస్తానన్నారు. చట్టం అతిక్రమిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి అండ


సాయం అందిస్తున్న సొసైటీ సభ్యులు

సారంగపూర్: మండల కేంద్రానికి చెందిన లక్ష్మీపతి అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సారంగపూర్‌కే చెందిన నవభారత్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు బుధవారం బాధిత కుటుంబానికి రూ.10వేలను ఆర్థికసాయంగా అందించారు. తమతో కలిసి తిరిగిన లక్ష్మీపతి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ప్రవీణ్, అహ్మద్, నయీం, భీమలింగం, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఎరువులు, విత్తనాలు

ముధోల్: మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బిద్రెల్లి ఆధ్వర్యంలో రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్‌గౌడ్ తెలిపారు. బాసర, ముధోల్ గోదాం నందు డీఏపీ బస్తా రూ.1350, బాసరలో 12:32:16 రూ.1470, ముధోల్, బాసర గోదాంలలో యూరియా ధర రూ.267కు అందుబాటులో ఉందన్నారు. కావాల్సిన రైతులు ఆధార్‌తో సంఘం కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

రమేశ్‌రెడ్డి వర్ధంతి

దిలావర్‌పూర్: మండల కేంద్రంలో బుధవారం డీసీసీబీ మాజీ చైర్మన్ పొద్దుటూరి రమేశ్‌రెడ్డి 26వ వర్ధంతిని వారి కుటుంబసభ్యులు, నాయకులు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 1998 జులై 10న డీసీసీబీ చైర్మన్‌గా ఉన్న సమయంలో నక్సలైట్ల కాల్పుల్లో మృతి చెందారని.. పేదలకు ఆయన చేసిన సేవలను మండల ప్రజలు గుర్తు చేసుకున్నారు. రమేశ్‌రెడ్డి కుటుంబసభ్యులు పి.రవీందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పత్తిరెడ్డి రాజేశ్వర్, మాజీ సర్పంచ్ జంగం వీరేశ్‌కుమార్, నాయకులు మల్లేశ్, సుభాశ్, గంగాధర్, నర్సయ్య, భోజారాం తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి


అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీనివాస్

దిలావర్‌పూర్: నేరాల నియంత్రణకు గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని.. వాటి నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని నిర్మల్ సీఐ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని సిర్గాపూర్ గ్రామంలో వీధుల నుంచి బస్టాండ్ ప్రాంతం వరకు ఏర్పాటు చేసిన కెమెరాలను పరిశీలించారు. వాటి నిర్వహణకు పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్‌రూంను పరిశీలించారు. పని చేయని కెమెరాలకు మరమ్మతులు చేయించాలని గ్రామస్తులకు సూచించారు. దిలావర్‌పూర్ ఎస్సై రాజేశ్వర్‌గౌడ్, సిబ్బంది, మాజీ సర్పంచ్ గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కుంటాల: ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై రజనీకాంత్ పేర్కొన్నారు. బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఆటోడ్రైవర్లకు రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించారు. లైసెన్స్, వాహన పత్రాలు లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరిమితికి మించి ప్రయాణికులను తరలించొద్దని.. వారితో మర్యాదగా నడుచుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎస్సై రాందాస్, ఆటోడ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

చెట్లతోనే మానవాళి మనుగడ

• ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు


కడెంలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, డీఆర్డీవో విజయలక్ష్మి

కడెం: చెట్లతోనే మానవాళి మనుగడ సాధ్యమని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సంపద వనాల్లో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం డీఆర్డీవో విజయలక్ష్మితో కలిసి మొక్కలు నాటారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వనమహోత్సవంలో భాగంగా ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేస్తున్నామని, ప్రతీ ఒక్కరు నాటి సంరక్షించాలని సూచించారు. కోతుల బెడద తగ్గించేందుకు అటవీప్రాంతం, గ్రామ పరిసరాల్లో పండ్ల మొక్కలు నాటేలా చర్యలు తీసుకుంటున్నట్లు డీఆర్డీవో తెలిపారు. తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో అరుణ, కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దుర్గభవాని, మాజీ మండలాధ్యక్షుడు గొళ్ల వెంకటేశ్, నాయకులు రమేశ్, ఇందూర్‌నేత, రమేశ్, భూషణ్, లక్ష్మణ్, తరి శంకర్, వెంకటేశ్, బబ్లూ, ఈజీఎస్ టీఏలు కాంతారావు, శ్రీనివాస్, గణేశ్ తదితరులున్నారు.

దస్తురాబాద్: మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మొక్కలు నాటారు. అనంతరం మండలంలోని గొడిసిర్యాల పరిధిలోని గోండుగూడకు చెందిన లబ్ధిదారుకు కల్యాణలక్ష్మి చెక్కు అందించారు. ఎంపీడీవో రమేశ్, ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మల్లేశ్, కిషన్, శ్రీనివాస్, రమేశ్‌రావ్, కార్యదర్శి సత్యనారాయణ, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

పెంబి: తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 24 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే బొజ్జు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేశారు. వన మహోత్సవంలో భాగంగా తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల ఆవరణలో మొక్కలు నాటారు. తహసీల్దార్ లక్ష్మణ్, ఎంపీడీవో రమాకాంత్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు స్వప్నీల్‌రెడ్డి, ఈజీఎస్ సిబ్బంది ఉన్నారు.

పునరావాస గ్రామస్తుల వినతి

కడెం: తమకు సాగుభూమిని సిద్ధం చేసి అప్పగించాలని మండలంలోని పునరావాస గ్రామాలైన రాంపూర్, మైసంపేట్ గ్రామస్తులు కోరారు. బుధవారం ఉట్నూర్‌లో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు, కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణకు వినతిపత్రం అందజేశారు. భూముల చదును, త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం, బావుల తవ్వకంతో పాటు సాగు భూములకు పట్టాలివ్వాలని కోరారు. రూ.15 లక్షల ప్యాకేజీ అందేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నర్సయ్య, కోవ ప్రవీణ్, రాజం, జగ్గారావు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

'వారసత్వ నియామకాలు చేపట్టాలి'

తమకు వారసత్వ నియామకాలు చేపట్టాలని నియోజకవర్గంలోని వీఆర్‌ఏలు కడెంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నం.81, 85 ప్రకారం..61 ఏళ్లు నిండిన వీఆర్‌ఏల ఉద్యోగాలను వారసులకు ఇవ్వాలని గత ప్రభుత్వం జీవో జారీ చేసిందని పేర్కొన్నారు. ఈ జీవోలపై ఉన్న స్టే కారణంగా నియామకాలు చేపట్టలేదన్నారు. ఈ అంశం సీఎం దృష్టికి తీసుకెళ్లి జీవోలు అమలయ్యేలా చూడాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఇందులో దామెర రాజు, సుధాకర్, లక్ష్మయ్య, శ్రీనివాస్, రాజేశ్వరి, గంగయ్య, రాజు, లింగన్న, పూల, పోషన్న, సంతోశ్ తదితరులు ఉన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

• పాఠశాలలు తనిఖీ చేసిన తహసీల్దార్లు


లక్ష్మణచాంద: రాచాపూర్‌లో వంటగది పరిశీలిస్తున్న తహసీల్దార్ జానకి


నర్సాపూర్(జి) కేజీబీవీలో భోజనం పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్


కుంటాలలో భోజనం పరిశీలిస్తున్న తహసీల్దార్

లక్ష్మణచాంద: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని తహసీల్దార్ జానకి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని రాచాపూర్ మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలను తహసీల్దార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగది, సరుకులు నిల్వ చేసే గది పరిశీలించారు. పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలని హెల్త్ సూపర్‌వైజర్‌కు సూచించారు. ప్రిన్సిపాల్ రాజు, ఉపాధ్యాయులు సుష్మారాణి, ప్రణయ్, లింగయ్య, నాగరాజు, నర్సయ్య తదితరులు ఉన్నారు.

నర్సాపూర్(జి): కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని కేజీబీవీలో బుధవారం మధ్యాహ్న భోజనాన్ని తహసీల్దార్ సోమ శ్రీనివాస్ పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. ఆయన వెంట ఆర్ఐ వేణుగోపాల్ ఉన్నారు.

కుంటాల: విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్‌ఖాన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం పరిశీలించారు. రోజు మంచి భోజనం పెడుతున్నారా.. లేదా? అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వారి వెంట ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్ ఉన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం


న్యూవెల్మల్‌లో మొక్క నాటుతున్న డీఆర్డీవో


భైంసారూరల్: మొక్క నాటుతున్న సీఐ నైలు


లోకేశ్వరం: రాజూరలో మొక్కలతో మహిళలు

సోన్: మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదామని డీఆర్డీవో విజయలక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని న్యూవెల్మల్, న్యూబొప్పారం, కూచన్‌పెల్లి, కడ్తాల్ సాకెర గ్రామాల్లో వనమహోత్సవంలో నాటిన మొక్కలను పరిశీలించారు. కూచన్‌పెల్లి, కడ్తాల్ గ్రామాల్లోని నర్సరీల్లో పెంచుతున్న డ్రాగన్‌ఫ్రూట్ మొక్కలను పరిశీలించారు. అంతకు ముందు న్యూ వెల్మల్ శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేసి ఆవరణలో మొక్కలు నాటారు. ఏపీఓ మంజుల, టీఏ కృష్ణ, సంధ్య, ఎఫ్ఏ లక్ష్మణ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సోన్ మండలంలోని గంజాల్ క్రీడా ప్రాంగణంలో ఎస్సై కె.గోపి సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుర్జిత్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన గంగపుత్రులు

లోకేశ్వరం: మండలంలోని రాజూర గ్రామంలో గంగపుత్ర సంఘం భవన ఆవరణలో సభ్యులు మొక్కలు నాటారు. వన మహోత్సవంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షురాలు ముత్తవ్వ, పోసాని, సరస్వతి ఉన్నారు.

నర్సాపూర్(జి): మానవాళి మనుగడకు మొక్కలే జీవనాధారమని ఎస్సై హన్మాండ్లు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని రామాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఎంపీఓ శ్రీనివాస్‌గౌడ్, ఏఎస్సైలు మాన్‌సింగ్, దేవేందర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి వీణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భైంసారూరల్: పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి కాపాడుకుందామని సీఐ నైలు అన్నారు. వన మహోత్సవంలో భాగంగా బుధవారం భైంసారూరల్ పోలీస్‌స్టేషన్‌లో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. నాటిన మొక్కలకు నీటిని అందించి సంరక్షించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఏఎస్సై మారుతి, పోలీసులు పాల్గొన్నారు.

అడెల్లిలో..

సారంగపూర్: వన మహోత్సవంలో భాగంగా బుధవారం మండలంలోని అడెల్లి మహాపోచమ్మ ఆలయ ఆవరణలో స్థానిక ఎస్సై శ్రీకాంత్ మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను రక్షించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఆలయ సీనియర్ అసిస్టెంట్ రమణారావు, ఎఫ్ఏ శ్రీనివాస్, అడెల్లి వీడీసీ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

కుంటాల: పర్యావరణ పరిరక్షణకు నాటిన మొక్కలను సంరక్షించాలని ఎంపీడీవో ఎం.ఏ.రహీం పేర్కొన్నారు. వన మహోత్సవంలో భాగంగా బుధవారం కుంటాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏపీవో గట్టుపల్లి నవీన్, పంచాయతీ కార్యదర్శి రాజబాపు, జేఏల్ వెంకటేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

'కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలి'


ఖానాపూర్‌లో ధర్నా చేస్తున్న ఆశవర్కర్లు

భైంసాటౌన్: కేంద్ర ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని సీఐటీయూ జిల్లా నాయకులు పోశెట్టి, బి.లలిత డిమాండ్ చేశారు. ఈ మేరకు అంగన్‌వాడీలు, ఆశవర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు అందించి నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరారు. బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేటీకరణ విధానాలు అమలు చేస్తుండటంతో కార్మికులకు అన్యాయం జరుగుతోందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సైతం హామీలు అమలు చేయడం లేదన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో కోమల్‌రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ ముధోల్ గౌరవాధ్యక్షులు విజయ, అధ్యక్షులు ఇంద్రమాల, కార్యదర్శి సరిత, నాయకులు నంద, సులోచన, మౌనిక, విజయ,అంగన్వాడీ జిల్లా ఉపాధ్యక్షులు రజియా, ఫర్జానా, పంచాయతీ కార్మిక నాయకులు లక్ష్మణ్,సాయి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్: అన్ని వర్గాల కార్మికులకు ప్రభుత్వం కనీస వేతనం నెలకు రూ.26 వేలు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు డాకూరి తిరుపతి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశ వర్కర్లతో కలిసి ధర్నా చేశారు. ఆశవర్కర్లకు నిర్వహించే పరీక్షను, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు కార్మిక కోడ్లను రద్దు చేయాలని కోరారు. డిప్యూటి మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 8 నెలల వేతనాలను విడుదల చేయాలని పేర్కొన్నారు. అనంతరం తహసీల్దార్ మంజులకు వినతిపత్రం అందజేశారు. నాగెల్లి నర్సయ్య, కమల, రజిత, మంజుల, వినోద, జ్యోతి, నర్సయ్య, పోశెట్టి, దిగంబర్, సోమేశ్ తదితరులున్నారు.

బ్యాగులు, పెన్నుల అందజేత

ఖానాపూర్: మండలంలోని కోలాంగూడ ప్రభుత్వ పాఠశాలలో పని చేసి పెంబి జెడ్పీహెచ్‌ఎస్‌కు పదోన్నతిపై వెళ్తున్న ఉపాధ్యాయుడు బెల్లాల రాజశ్రీనివాస్ విద్యార్థులకు రూ.6 వేల విలువైన బ్యాగులు, పెన్నులను అందజేశారు. అంతకుముందు గ్రామస్తులు ఉపాధ్యాయుడిని సన్మానించారు. సురేశ్, అనురాధ, పీర్యా, శారద తదితరులున్నారు.

పరామర్శ

తానూరు: మండలంలోని దాగాం గ్రామానికి చెందిన మాలన్‌బాయి, గోవర్ధన్‌గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు నారాయణ్‌రావ్ పటేల్ పరామర్శించారు. చంద్రకాంత్ యాదవ్, శంకర్ చంద్రే, సదాశివ్ పటేల్, సుదర్శన్‌రెడ్డి, గణేశ్ ఉన్నారు.

వివరాలు నమోదు చేసుకోవాలి

ముధోల్: రైతులు పంటల వివరాలను ఏఈవోల దగ్గర నమోదు చేసుకోవాలని ఏఈవో రుషి అన్నారు. బుధవారం మండల కేంద్రం శివారులో పంటలు పరిశీలించి రైతులకు సూచనలు చేశారు.

మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి


ఆర్డీవోకు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

భైంసాటౌన్: ఎన్నికలవేళ మహిళలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని బీజేపీ మహిళా మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపి ఆర్డీవో కోమల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మహిళా మోర్చా అసెంబ్లీ కోకన్వీనర్ సిరం సుష్మారెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల్లో ఉచిత బస్సు ప్రయాణం మాత్రమే అమలు చేస్తున్నారన్నారు. నెలకు రూ.2,500, రూ.4 వేలకు పింఛన్ల పెంపు కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కల్యాణ లక్ష్మి పథకం కింద రూ.లక్షతోపాటు తులం బంగారం హామీ ఏమైందని ప్రశ్నించారు. హామీలు నెరవేర్చకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ముధోల్ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు దీపాళి, భైంసా పట్టణ అధ్యక్షురాలు ప్రమీల, శారద పాల్గొన్నారు.

ఏరియాస్పత్రిలో బెడ్‌షీట్లు ఏర్పాటు

సాక్షి స్పందన


బెడ్‌లపై ఏర్పాటు చేసిన బెడ్‌షీట్లు

భైంసాటౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఏరియాస్పత్రి లో అపరిశుభ్ర బెడ్లపై బెడ్‌షీట్లు లేకుండా రోగులకు వైద్య సేవలందించడంపై ఈనెల 9న మంగళవారం 'ఇవేం వైద్యసేవలు' అనే శీర్షికన సాక్షిలో కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు బెడ్లపై తాత్కాలిక(వినియోగించి పడేసేవి) బెడ్‌షీట్లు ఏర్పాటు చేశారు. ఇనుప మంచాలపై కొన్నిచోట్ల బెడ్లు(పరుపులు) ఏర్పాటు చేశారు. ఇంకా కొన్ని మంచాలపై బెడ్లు లేకుండానే రోగులకు చికిత్స అందిస్తున్నారు. రోగులకు ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని పలువురు కోరుతున్నారు.

వైద్యశాలలో నాగుపాము కలకలం..!


మందులపై పాము


కుంటాల: మండల కేంద్రంలోని వైద్యశాలలో బుధవారం నాగుపాము కలకలం రేపింది. ఫార్మసిస్ట్ సంతోషిని, తాత్కాలిక ఉద్యోగులు మిర్యాల రవీందర్, అరుణ విధులు నిర్వర్తిస్తున్నారు. సాయంత్రం ఇంటికి వెళ్లే క్రమంలో రవీందర్, అరుణ వైద్యశాలను చీపురుతో శుభ్రం చేసే క్రమంలో నాగుపాము కనిపించింది. ఆస్పత్రిలో తిరుగుతూ.. రోగులకు ఇచ్చే మందుల వద్దకు చేరింది. సిబ్బంది గమనించి నాగపామును పట్టుకొని చంపేశారు. రోగులు లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. దీంతో సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

కమల్‌కోట్ పాఠశాలకు ప్రింటర్ విరాళం


ప్రింటర్‌ను అందిస్తున్న ఉపాధ్యాయులు

మామడ: మండలంలోని కమల్‌కోట్ ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు శ్రీ విద్య, అరుణ, దేవపాల, శ్రీనివాస్ బుధవారం పాఠశాలకు రూ.15వేల విలువైన కలర్ ప్రింటర్‌ను విరాళంగా అందించారు. ఈసందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులను గ్రామస్తులు, విద్యార్థులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మన్మథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ముత్యంరెడ్డి, లక్ష్మి నారాయణ, మహేశ్, రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవలోనే ఖథ్‌గాం మాజీ సర్పంచ్


మరమ్మతులు చేయిస్తున్న మాజీ సర్పంచ్ రాజు

భైంసారూరల్: మండలంలోని ఖథ్‌గాంలో తాజా మాజీ సర్పంచ్ రాజు తన పదవీకాలం పూర్తయినా.. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. బోరు మోటారు చెడిపోయినా, ట్రాన్స్‌ఫార్మర్ వద్ద తలెత్తిన సమస్యలను పరిష్కరిస్తున్నాడు. గ్రామస్తులకు సేవ చేయడమే లక్ష్యంగా ఐదేళ్లు సర్పంచ్‌గా పనిచేశానని..రానున్న రోజుల్లో పదవీ లేకున్నా ప్రజాసేవలో కొనసాగుతానని రాజు పేర్కొన్నాడు.

సంక్షిప్త వార్తలు

ఉపాధ్యాయులకు సన్మానం

బాసర:మండలంలోని కీర్గుల్ (బి) ప్రాథమికోన్నత పాఠశాలలో ఆరేళ్లు విధులు నిర్వర్తించి ఇటీవల బదిలీపై లోకేశ్వరం మండలం పిప్రి పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయుడు నర్సింగ్‌రావును ఘనంగా సన్మానించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పవన్ చంద్ర, హెచ్‌ఎంలు రమాదేవి. నర్సారెడ్డి. ఉపాధ్యాయులు భాగ్య, శైలజ, గంగాధర్, రవీందర్‌రెడ్డి, శ్రీధర్, మాజీ ఎంపీటీసీ ప్రభాకర్ పాల్గొన్నారు.

బాసరలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు ఇటీవల పదోన్నతి పొందగా ఎంఈవో మైసాజీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పాఠశాలలో కొక్కుల గంగాధర్, ఉషాకిరణ్, రవీందర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. పాఠశాలకు బదిలీపై వచ్చిన బడకల గంగారావును తోటి ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లతీఫ్, సరోజదేవి, రాజేశ్వరి, శ్రీనివాస్, శ్రీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చామన్‌పెల్లిలో..

లక్ష్మణచాంద: మండలంలోని చామన్‌పెల్లి పాఠశాలలో పని చేసి బదిలీపై పాక్‌పట్ల వెళ్లిన ఉపాధ్యాయుడు గోవర్ధన్‌రావును పాఠశాలలో ఘనంగా సన్మానించారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం రాజు నాయక్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాసరి శంకర్, పెంట అశోక్, పీఆర్టీయూ ప్రధాన కార్యదర్శి చక్రాల హరిప్రసాద్ పాల్గొన్నారు.

ఖానాపూర్: మండలంలోని పాతఎల్లాపూర్ జెడ్పీహెచ్‌ఎస్, ప్రాథమిక పాఠశాలల్లో పని చేసి బదిలీ, పదోన్నతిపై వెళ్లిన వారితో పాటు పాఠశాలకు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులను బుధవారం ఘనంగా సన్మానించారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం రమాదేవి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు రాజన్న, శ్రీనివాస్, విజయ్, రాము, మహేంద్రచారి, సుమలత, కిషన్, మారుతి, రవీందర్‌రెడ్డి, శంకర్, రాణి, నచ్చేందర్, నెహ్రూ, వాణిలను సన్మానించారు.

జిల్లా కేంద్రంలో..

నిర్మల్‌ఖిల్లా: భైంసా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి గత నెల 30న ఉద్యోగ విరమణ పొందిన వ్యాయామ ఉపాధ్యాయుడు నాఫ్డేఖాన్‌ను జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం(పెటా) ఆధ్వర్యంలో బుధవారం జిల్లాకేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూక్య రమేశ్, భోజన్న, జిల్లా క్రీడల అధికారి శ్రీనివాస్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి రమణారావు, వ్యాయామ ఉపాధ్యాయులు రాంజీ, సుధీర్‌సింగ్, లక్ష్మణ్, అంబాజీ, అన్నపూర్ణ, శ్రీనివాస్, కాంతారావు, భూమన్న, జమున, వెన్నెల, సంగీత, శ్వేత, సురేఖ పాల్గొన్నారు.

మన్మద్‌లో దాతలకు..

లోకేశ్వరం: మండలంలోని మన్మద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సామగ్రి అందించిన దాతలను బుధవారం ఎంఈవో చంద్రకాంత్ సన్మానించారు. రూ.16 వేల విలువైన మైక్‌సెట్‌ను అదే గ్రామానికి చెందిన మహేందర్‌రెడ్డి, రూ.12 వేల విలువైన టై, బెల్టులను చిన్న పీరాజీ, రఘుపతిరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం మల్కాగౌడ్, ఉపాధ్యాయులు దేవేందర్, గంగాధర్, రాజేందర్, సుధీర్‌కుమార్, వినోద్‌రెడ్డి, విజయకుమారి, నవీన్‌కుమార్, గోదావరి, సౌజన్య ఉన్నారు.

సన్మానం

కుంటాల: మండల ప్రత్యేకాధికారిగా బాధ్యతలు చేపట్టిన డీపీవో శ్రీనివాస్‌ను బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు సన్మానించారు. ఎంపీడీవో ఎంఏ రహీం, అన్నపూర్ణ, సీనియర్ అసిస్టెంట్ నవీన్‌కుమార్, కార్యదర్శులు రాజబాపు, అరుణ ఉన్నారు.